# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 248 VEKUVA SAMAYAM TELUGU DAILY తేది: శుక్రవారం 16 అక్టోబర్ 2026

* Mahabubnagar * Hyderabad * Rangareddy & Miryalaguda సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 12




**సమయం ప్రతినిధి:** న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నాయకులు సుప్రీంకోర్టు వరకు చేపట్టిన నిరసన ప్రదర్శనపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు చేసే ప్రయత్నాలను ఎవరూ పట్టించుకోరని తేల్చిచెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్ణయాలను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీతోపాటు ఇండియా కూటమి నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. అయితే, నోటీసులు జారీ చేసినంత మాత్రాన రాజకీయ నాయకుల ప్రవర్తనను సమర్థించినట్లు కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, న్యాయవాది గౌరవ్ భాటియా సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఇండియా కూటమి చేపట్టిన నిరసన అంశాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్.. 'న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు' అని వ్యాఖ్యానించారు.




**న్యూఢిల్లీ, సమయం ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలో పలు పాఠశాలలకు గురువారం ఉదయం బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ రావడం తీవ్ర కలకలం రేపింది. పాఠశాలల యాజమాన్యాల సమాచారం మేరకు పోలీసులు, భద్రతా సిబ్బంది రంగంలోకి దిగారు. ఆయా పాఠశాలలకు వెంటనే చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని అధికారులు వెల్లడించారు. ఈ బెదిరింపులకు సంబంధించి పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కాగా, రెండు రోజుల క్రితమే ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఉన్న పాఠశాలలకూ ఇదే తరహా బెదిరింపులు వచ్చాయి. అక్టోబర్ 12న రోహిణిలోని వెంకటేశ్వర్ గ్లోబల్ స్కూల్, మౌంట్ అబు పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపులు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిపై ఢిల్లీ అగ్నిమాపక శాఖకు సమాచారం అందడంతో సంబంధిత బృందాలు రంగంలోకి దిగి తనిఖీలు నిర్వహించాయి. అయితే, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.తాజాగా మరోసారి పలు పాఠశాలలకు బెదిరింపు ఈ-మెయిల్స్ రావడంతో విద్యాసంస్థల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. వరుస బెదిరింపుల వెనుక ఎవరు ఉన్నారు? ఈ-మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయి? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




**సమయం ప్రతినిధి:** డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధి వెలుపల తొలిసారిగా జాతీయ సరస్ మేళాను నిర్వహిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తోందని తెలిపారు.డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఢిల్లీ-ఎన్‌సీ ఆర్ పరిధి వెలుపల తొలిసారిగా జాతీయ సరస్ మేళాను నిర్వహిస్తున్న కేంద్ర గ్రామీణా భివృద్ధి శాఖ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తోందని తెలిపారు.డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'స్వయం ఏపీ' (Swayam AP) కార్యక్రమం ద్వారా ఈ-కామర్స్, గ్లోబల్ మార్కెట్లతో అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని చంద్రబాబు తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత ప్రచారం.. మార్కెట్ సదుపాయాలు అందుబాటులోకి వస్తే వారు ఆర్థికంగా మరింత ఎదిగేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం ఒక ఎంటర్‌ప్రైజ్ కేంద్రంగా, ప్రతి మహిళ సంపద సృష్టికర్తగా మారాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**ప్రపంచాన్ని ఎల్‌నినో విపత్తు వణికిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎల్‌నినో ఎఫెక్ట్ ప్రపంచవ్యాప్తంగా ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. 100 దేశాల్లో ఎల్‌నినో ప్రభావం ఉందని ఐక్యరాజ్య సమితి వెల్లడించిందని గుర్తు చేశారు.**




**హైదరాబాద్, అక్టోబర్ 15 సమయం ప్రతినిధి:** దీనివల్ల తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందని చెప్పారు. అన్ని జీవరాశులపై ఈ ఎల్‌నినో ప్రభావం ఉందని పేర్కొన్నారు.

**చేయిదాటనున్న పరిస్థితులు..** ఎల్‌నినో విషయంలో శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారని తెలంగాణ సీఎం గుర్తు చేశారు. ఎల్‌నినో వల్ల చేయి దాటే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాభావంపై రైతులను ముందే హెచ్చరించామని పేర్కొన్నారు. ఈ ఎల్‌నినోను ఎదుర్కోవడానికి కార్యాచరణ చేపట్టామని అన్నారు. అలాగే రైతులను ఆదుకునేందుకు చర్యలు కూడా చేపట్టామని వివరించారు.

**వేసవి తరహాలో అధిక ఉష్ణోగ్రతలు..** ఎండల తీవ్రత బాగా పెరిగిందని చెప్పారు. వేసవి తరహాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయని తెలిపారు. విద్యుత్‌తో పాటు నీటి అవసరాలు కూడా పెరుగుతున్నాయని వివరిం చారు. అయినా డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తూ.. రైతులు, పరిశ్రమలకు సరఫరా చేస్తోందని అన్నారు.

**ఓ సీజన్ పంట వాయిదా వేసుకోవాలి..** ఎండాకాలం పంటలు వేయడం మానుకోవాలని రైతులకు సీఎం రేవంత్ సూచించారు. ఒక సీజన్ పంటను వాయిదా వేసుకోవాలని వారికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎవరో చెప్పిన మాటలను నమ్మొద్దంటూ రైతులకు స్పష్టం చేశారు. రైతులతోపాటు రైతు కూలీలకూ కూడా ఇబ్బందికర పరిస్థితులు నెలకున్నాయని వివరించారు. రైతు కూలీలను ఉపాధి హామీ పని ద్వారా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉపాధి కూలీల ద్వారా చెరువులు, కుంటలను వచ్చే వర్షాకాలానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పథకాలతో ఎల్‌నినో విపత్తును ఎదుర్కొందామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.పరిస్థితిని చూసి కొందరు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి సీఎం రేవంత్ విమర్శించారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా ఆరో రోజు బతుకమ్మ సంబరాలు



**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గురువారం ఆరో రోజు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు. ఎక్సైజ్, నీటిపారుదల, రిజిస్ట్రేషన్, వ్యవసాయ, సహకార, ఆత్మ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేస్తూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించి పండుగ ప్రత్యేకతను చాటిచెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, సహాయ కలెక్టర్ శిక్షణాధికారి సాయి శివాని, జిల్లా రెవెన్యూ అధికారి నిర్మల, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీతతో పాటు పలువురు జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం

**రంగారెడ్డి, (సమయం ప్రతినిధి):** ప్రకృతిని ఆరాధిస్తూ మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే గొప్ప వేడుక బతుకమ్మ పండుగ అని ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొని పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకతని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. దేశవిదేశాల్లో గుర్తింపు పొందిన ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతోందన్నారు. మహిళలంతా తొమ్మిది రోజులపాటు ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రకృతిని గౌరవిస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు



అందించేలా పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శాంతిశ్రీ, వయోజన విద్యాశాఖ అధికారి అనిత, వైద్య ఆరోగ్య శాఖ, మెప్మా, రెవెన్యూ శాఖల మహిళా అధికారులు, సీడీపీఓలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సంపాదకీయం

## మోదీపై బద్ధ వ్యతిరేకత ఇంకా రాలేదు!

తరువాత ఏమిటి? నిరసనల వెల్లువలో ఉన్న మనం ఇకపై ఏం చేయాలి? బెంగాలీ మార్కెట్‌లో కూర్చుని, ఏమంత రుచిగా లేని కాఫీ తాగుతూ నాలో నేను నిశితంగా, లోతుగా తర్కించుకున్నాను. ఈ ప్రశ్న అడిగేందుకు ఇది సందర్భోచిత సమయం కూడా. అక్టోబర్ 12న డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా వర్ధంతి. ఆయన చెప్పిన ఒక సత్యాన్ని మనం విస్మరించకూడదు. అదేమిటంటే 'ఒక సజీవ ప్రజా సమూహం ఐదు సంవత్సరాలు వేచి ఉండదు' అని. పోలీసులు గత పదిరోజులలో ఐదుసార్లు నన్ను నిర్బంధించారు–పట్టుకున్నారు, లాక్కెళ్లారు, నెట్టివేశారు, పోలీస్‌వ్యాన్‌లోకి విసిరివేశారు. ఎందుకు? భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపినందుకు! సుప్రీంకోర్టు దాకా సాగిన నిరసన ప్రదర్శనలో పాల్గొని మేము వెనక్కు వచ్చి బెంగాలీ మార్కెట్‌లో కూర్చుని కాఫీ సేవనంలో సేదతీరిన సందర్భమది. న్యాయ వ్యవస్థకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కాదు అది. న్యాయస్థానాలపై ఒత్తిడి చేసే ప్రయత్నం కూడా ఎంతమాత్రం కాదది. గత వారాంతంలో ఢిల్లీ వీధులలో అభాసుపాలైన సుప్రీంకోర్టు గౌరవాన్ని ఉద్ధరించేందుకు జరిగిన ప్రయత్నమే ఆ నిరసన ప్రదర్శన. అడుగడుగునా కర్ఫ్యూ అమల్లో ఉన్న జాతీయ రాజధానిలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ఈ దేశ పౌరులుగా మాకు హక్కు ఉన్నదనే సత్యాన్ని చాటి చెప్పేందుకు నిర్వహించిన నిరసన అది. ఎటువంటి క్షణమది? ఒక భీతావహ పరిస్థితిని మేము చవి చూశాము. సరే, తదుపరి చర్య ఎలా ఉండాలి? సీఈసీ వ్యతిరేక ఉద్యమం విస్తరించాల్సి ఉన్నది– భౌగోళికంగా, సామాజికంగా. ఆసేతుహిమాచలం అన్ని ప్రాంతాలకు ఈ ఉద్యమాగ్ని వ్యాపించాలి. సమస్త సామాజిక శ్రేణులూ ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలి. వీధులలో రోజూ యథావిధిగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ కొన్ని కొత్త కార్యాచరణ పద్ధతులను రూపొందించుకోవాలి. వ్యవస్థాగతంగా ఒత్తిళ్లు తీసుకువచ్చేందుకు తోడ్పడే అంశాలను గుర్తించాలి. ఉపయోగించుకోవాలి. నిరసన వ్యూహమూ, ఎత్తుగడలు రూపొందించుకుంటూ గమ్యమూ, దాన్ని చేరే మార్గాన్ని అర్థం చేసుకోవడం లక్ష్య సాధనకు విశేషంగా తోడ్పడగలదు. రాజనీతి శాస్త్రవేత్త సుహాస్ పల్షికర్ ప్రస్తుత నిరసనలను 'పునర్ ప్రజాస్వామ్యీకరణ'గా అభివర్ణించారు. నిర్వీర్యమైన పలు రాజ్యాంగ వ్యవస్థలను పునరుద్ధరించేందుకు అదొక మార్గమని ఆయన పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన (నేను తరచూ పేర్కొనే) 'ప్రజాస్వామ్యాన్ని స్వాధీనం చేసుకోవడం' అనే దుష్ట ప్రక్రియ పర్యవసానాలే మన రాజ్యాంగ వ్యవస్థల వైఫల్యాలు. చిత్రమేమిటంటే 'ప్రజాస్వామ్యాన్ని స్వాధీనం చేసుకోవడం' అనేది పూర్తిగా ప్రజాస్వామిక పద్ధతులలోనే జరిగింది. ఇందుకొక కీలక ఉపకరణం 'ఎన్నికలపై గుత్తాధిపత్యాన్ని సాధించడం'. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి కొత్త నిబంధనలతో ఎన్నికల సంఘం తమకు అనుకూలంగా వ్యవహరించేలా చేసుకోవడం సంభవించింది. సరే, దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీని దుర్వినియోగపరచడం ఉండనే ఉంది. తుదకు ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), నియోజకవర్గాల పునర్విభజన, ఒక దేశం--ఒకే ఎన్నిక మొదలైన వాటితో ఎన్నికల వ్యవస్థను ఎటువంటి మినహాయింపు లేకుండా స్వాయత్తం చేసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భారతీయ జనతా పార్టీకి శాశ్వత మెజారిటీ లభించేలా చేసేందుకే ఇవన్నీ జరుగుతున్నాయి. ఇదిగో ఈ దుర్మార్గ, రాజ్యాంగ విరుద్ధ పన్నాగాలకు వ్యతిరేకంగానే ప్రస్తుత నిరసనలు ప్రజ్వరిల్లాయి. ఎన్నికల సమగ్రత పునరుద్ధరణకే ఈ నిరసనలు. ఎన్నికల ప్రక్రియ న్యాయబద్ధంగా అమలు కావాలన్నదే వాటి ఏకైక లక్ష్యం. నిరసనకారులకు ఉమ్మడిగా ఒక అధికారిక ప్రణాళిక లేకపోయినప్పటికీ మూడు డిమాండ్ల విషయంలో వారి మధ్య పూర్తి ఏకీభావం ఉన్నది. వాటిలో మొదటిది–– సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా లేదా అభిశంసన. భారత ఎన్నికల సంఘం పనితీరు రాజ్యాంగబద్ధంగా ఉండేలా చేసి, దాని విశ్వసనీయతను పునరుద్ధరించే దిశగా ఇదొక ప్రతీకాత్మక చర్య. రెండవది–'సర్' ఉపసంహరణ. తద్వారా, ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద ఓట్ల తొలగింపును నిరర్థకం చేయడం. మూడవది–ఎన్నికల సంఘం కమిషనర్లుగా ఎవరినైనా నియమించేందుకు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి నిర్నిబంధ అధికారాలను ఇచ్చిన 'ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు, పదవీ కాలం) చట్టం--2023' రద్దు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా జరగాలన్న ఆకాంక్షే ఈ డిమాండ్లకు ప్రాథమిక ప్రేరణ. కనీసం, 2014లో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చిన ఎన్నికల మాదిరిగా భారత పార్లమెంటరీ, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయవిహితంగా జరగాలని 'సర్' వ్యతిరేక ఆందోళనకారులు ఆశిస్తున్నారు. అంతకు తక్కువగా ఏదీ వారికి ఆమోదయోగ్యం కాదు, కాబోదు. ఈ నిరసనలు ఎన్నికల సమగ్రత పునరుద్ధరణకే గానీ 'పాలన మార్పు' (రెజిమ్ ఛేంజ్) కోసం కాదనే వాస్తవాన్ని గుర్తించాలి. నిరసనల వెనుక ఉన్న వివిధ శక్తులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెన్వెంటనే దిగిపోవాలని కోరుకుంటూ ఉండవచ్చుగానీ సామాన్య పౌరులను అసంఖ్యాకంగా వీధులలోకి తీసుకువచ్చింది మోదీ పట్ల బద్ధ వ్యతిరేకత కానేకాదు. ఇంతవరకు అటువంటి వ్యతిరేక భావం ప్రజల్లో లేదు. ప్రజాస్వామికంగా, శాంతియుతంగా అధికార బదిలీకి వెసులుబాటు నిచ్చే న్యాయబద్ధమైన వ్యవస్థ పునరుద్ధరణ లక్ష్యమే సామాన్యులను ఆందోళనా పథంలోకి నడిపిస్తోంది. ఇప్పటికైతే ఇదే సత్యం. వారి లక్ష్యం ప్రజాస్వామికమైనది. అది నెరవేరి తీరాలి. అది నెరవేరేందుకు దోహదం చేసే మార్గాలు అన్నీ మూసుకుపోతే జరిగేదేమిటి? ప్రస్తుత ఆందోళనలు పాలన మార్పునకై ప్రజా తిరుగుబాటుగా పరిణమిస్తాయి. అదే సంభవిస్తే పౌరులు, వ్యవస్థలు భారీ మూల్యం చెల్లించవలసిరావడం అనివార్యమవుతుంది. ఇటువంటి స్థితిని ఊహించడమే భీతావహం గొల్పుతోంది. నిరసనలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రజాస్వామిక శక్తుల, మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈ ఆందోళనలలో పాల్గొంటున్న శక్తుల పునర్వ్యవస్థీకరణ ఎంతైనా అవసరం.

## చిరునవ్వుల చిన్నారి హన్వికను పరామర్శించిన ఎమ్మెల్యే
### ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న తూడి మేఘారెడ్డి



వనపర్తి : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి హన్వికను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం పరామర్శించారు. ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపునకు చిన్నారి చిరునవ్వులతో సమాధానాలు చెప్పడం అక్కడున్న వారి మనసులను ఆకట్టుకుంది. వనపర్తి పట్టణంలోని పాతకోట 16వ వార్డుకు చెందిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టు యూనియన్ పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్ కుమార్తె హన్విక (8) కొత్త బస్టాండ్ వెనుక ఉన్న మేఘనాస్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. హన్వికకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ పంతులాల్‌కు సూచించారు. చిన్నారి ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిన తర్వాతే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారిని ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే కి చిరునవ్వులతో చెప్పిన సమాధానాలు వారి సంభాషణ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎలాంటి అధైర్యం చెందవద్దని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాల కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మంచారి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, దొడగుంటపల్లి కాంగ్రెస్ నాయకుడు అశోక్ రెడ్డి, ఆంధ్రజ్యోతి జిల్లా ఇన్‌చార్జి ముంత భాస్కర్ యాదవ్, 10టీవీ ప్రతినిధి గట్టుపల్లి రవికాంత్, రిపోర్టర్ సంద రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు
### తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి: వి.పి. గౌతం



మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో తాగునీటి సరఫరా, వ్యవసాయం, సాగునీరు, విద్యుత్ సమస్యలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి సమర్థంగా అమలు చేయాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేక అధికారి వి.పి. గౌతం అధికారులను ఆదేశించారు. గురువారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ వచ్చే వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జూరాల ప్రాజెక్టు నీటి నిల్వలు, సాగునీటి సరఫరా పరిస్థితులను సమీక్షిస్తూ అక్రమంగా మోటార్ల ద్వారా నీటిని వినియోగించకుండా రెవెన్యూ, నీటిపారుదల, పోలీసు శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పంపులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సూచించారు. తక్కువ నీటితో పండించే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి, రెండో దశ ఇళ్ల మంజూరుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కలెక్టర్లు ఖుష్బూ గుప్తా, ఆదర్శ్ సురభి, సి.హెచ్. ప్రియాంక, షేక్ రిజ్వాన్ బాషా, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ, భూముల రీ సర్వేపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 15 (వేకువ సమయం ప్రతినిధి): జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ స్నేహ శబరిష్ మండలంలోని బొద్దుగొండ, మదనాపురం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ, భూముల రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఓటరు జాబితా సవరణపై పరిశీలన

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ, మార్పులు, చేర్పుల ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చూడాలని, సవరణల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా భూముల రీ సర్వే

మదనాపురం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సర్వే పనులను చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వేకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. రైతులు సైతం తమ భూముల హద్దులను ముందుగానే నిర్ధారించుకోవాలని, దీనివల్ల సర్వే ప్రక్రియ సులభంగా, పారదర్శకంగా కొనసాగుతుందని తెలిపారు.

పంట మార్పిడితో నీటి వినియోగం తగ్గించాలి

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని కలెక్టర్ సూచించారు. నీటి వినియోగం తక్కువగా ఉండే పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. వీబీ–జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఉపయోగపడే వివిధ పనులను గుర్తించి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.

సాగునీరు, తాగునీటికి ఇబ్బందులు ఉండకూడదు

మండలంలో సాగునీరు, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అర్హులైన రైతులందరికీ పంట రుణాలు అందేలా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ చీర శ్రీనివాసులు, స్థానిక తహసీల్దార్ నాగ భవాని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేష్ రెడ్డి, సర్వేయర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సతీమణి



మక్తల్ : మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మంత్రి సతీమణి వాకిటి లలిత పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకలను సందడిగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, పూల పండుగ వైభవానికి బతుకమ్మ వేడుకలు నిదర్శనమని లలిత పేర్కొన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## 2బి బార్ల లాటరీకి సర్వం సిద్ధం.. దరఖాస్తుదారులు హాజరు కావాలి

కీసర సమయం ప్రతినిధి, అక్టోబర్ 15: మేడ్చల్–మల్కాజిగిరి: జిల్లాలో 2బి బార్ల కేటాయింపునకు సంబంధించి లాటరీ విధానం ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేసింది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిధిలోని అలియాబాద్–1, మూడుచింతలపల్లి–2, ఎల్లంపేట–2 బార్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ కీలక సూచనలు జారీ చేశారు. ఈ నెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు షామీర్‌పేట మండలం అంతాయిపల్లి గ్రామంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో లాటరీ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

**దరఖాస్తుదారులకు కీలక సూచన**

ఆయా బార్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ నిర్ణీత తేదీ, సమయానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో హాజరుకావాలని ఆర్. ప్రవీణ్ సూచించారు. లాటరీ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్ల నేపథ్యంలో అభ్యర్థులు ముందుగానే చేరుకోవాలని తెలిపారు. అలియాబాద్‌లో ఒకటి, మూడుచింతలపల్లిలో రెండు, ఎల్లంపేటలో రెండు బార్లకు లాటరీ నిర్వహించనుండటంతో సంబంధిత దరఖాస్తుదారులు ఈ ప్రక్రియపై దృష్టి సారించారు. లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యంలో అభ్యర్థులు అధికారుల సూచనలను పాటిస్తూ నిర్ణీత సమయానికి హాజరుకావాల్సి ఉంటుంది.

వేదిక: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ), అంతాయిపల్లి గ్రామం, షామీర్‌పేట మండలం.

తేదీ: 16 అక్టోబర్ 2026, శుక్రవారం. సమయం: ఉదయం 9 గంటలు.

జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ ఈ వివరాలను వెల్లడించారు.







# ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది
- ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- మహబూబ్‌నగర్‌లో హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్
- రూ.45 లక్షలతో నూతన హెల్త్ సెంటర్ ఏర్పాటు





(సమయం ప్రతినిధి, మహబూబ్‌నగర్): మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ముడా, మున్సిపల్ నిధులు రూ. 45 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ హెల్త్ సెంటర్‌లో మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి అవసరమైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించేందుకు ఆధునిక పరీక్షా పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అనుభవజ్ఞుడైన వైద్యుడిని కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విధి నిర్వహణలో నిమగ్నమయ్యే మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 'ఆరోగ్య తెలంగాణ' నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజారోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్‌లు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సిజే బెనహర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలీ, డాక్టర్ స్యామ్యూల్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

**కిషన్ నగర్, చించోడ్, అయ్యవారిపల్లి, వెంకట్ రెడ్డి పల్లి గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.. గ్రామ పంచాయతీ భవనాలకు భూమిపూజ**



షాద్‌నగర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు, రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

**కిషన్ నగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం**

కిషన్ నగర్ గ్రామంలో 1,020 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో మొదటి విడతలో 43 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో దశలో మరో 10 ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరో 10 ఇళ్లను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కిషన్ నగర్‌లో 48 మహిళా సంఘాలు ఆదర్శవంతంగా పనిచేస్తుండటం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ గ్రామ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

**చించోడ్‌లో రేషన్ కార్డుల పంపిణీ.. బీటీ రోడ్డుకు శంకుస్థాపన**

చించోడ్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 2.75 కోట్లతో హెచ్ఎండీఏ నిధులతో మంజూరైన చించోడ్ నుంచి వెంకట్ రెడ్డి పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షాధారిత పంటల సాగు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు. పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా మరో రెండు గంటల విద్యుత్ సరఫరా చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**అయ్యవారిపల్లిలో గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ**

అయ్యవారిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

**వెంకట్ రెడ్డి పల్లిలో స్మార్ట్ కార్డుల పంపిణీ..**
**తండాలో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం**

వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పూసల గడ్డ తండాలో 24 గంటల విద్యుత్ సరఫరాను, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగారి రవి,తాలూకా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్,సర్పంచులు బాబు నాయక్, నర్సమ్మ, నర్సింహులు, శ్రీనివాస్, రమేష్ నాయక్, శివకుమార్, రామకృష్ణ,వడ్ల జంగయ్య ,మల్లేష్,చందు నాయక్, నాయకులు ముబారక్ అలీ ఖాన్ ,రాజు,కుమార్ నాయక్, శ్రీధర్ రెడ్డి, అనంతం, ప్రకాష్ గౌడ్, కట్ట వెంకటేష్, భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తిగాపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిద్రిస్తున్న భర్త పై కిరోసిన్ పోసి నిప్పు అంటించిన భార్య!

నారాయణపేట:నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో వివాహేతర సంబంధం నేపథ్యంలో ఒక కుటుంబంలో తీవ్ర విషాదం అలముకుంది. మరికల్ మండలం మద్వార్ గ్రామానికి చెందిన బాలస్వామి (46), తెలపల్లి రాములమ్మ దంపతులకు సుమారు 28 ఏళ్ల క్రితం వివాహం కాగా, వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే బాలస్వామి అదే గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాములమ్మ భర్తను పలుమార్లు మందలించినప్పటికీ మార్పు రాలేదు. ఈ కారణంగానే గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి.

**నిద్రలో ఉన్న భర్తపై పెట్రోల్ పోసి నిప్పు**

భర్త తీరుతో తీవ్ర మనస్తాపానికి, ఆగ్రహానికి గురైన రాములమ్మ దారుణ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 24వ తేదీ రాత్రి బాలస్వామి ఇంట్లో గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఆమె ఈ ఘాతుకానికి పాల్పడింది. వ్యవసాయ పనుల నిమిత్తం ఇంట్లో నిల్వ ఉంచిన పెట్రోల్‌ను భర్తపై పోసి నిప్పంటించింది.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళి!

**యువతకు స్ఫూర్తి ప్రదాత కలాం ఆశయాలను కొనసాగించాలి - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా కలాం సేవలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి, విద్యార్థులు మరియు యువతకు అందించిన స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, కౌన్సిలర్ మురళి మోహన్, దిలీప్,ముబారక్ అలీ ఖాన్,సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,మల్లేష్ కొమ్మగంటి శ్రీహరి గౌడ్, బుడ్డ నరసింహ లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, మంగ మధు మంగ అశోక్,లైక్, జంగయ్య, సాయి కుమార్ చేగూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ దుబ్బ లక్ష్మయ్య, రఫీక్ పటేల్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



దేవరకద్ర : దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోళ్ల పెద్ద హన్మంత్ కుటుంబాన్ని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం, కిడ్నీ వ్యాధితో ఇటీవల మృతి చెందిన కోట్ల నాగన్న భార్య కోట్ల పద్మమ్మ కుటుంబాన్ని కూడా పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని నింపారు.





# జీవితంలోని మధుర జ్ఞాపకాలను పదిలపరిచేది ఫొటోగ్రాఫర్లే





## ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో ప్రభుత్వ విప్ యెన్నం

**(సమయం ప్రతినిధి, మహబూబ్‌నగర్):** జీవితంలోని అపురూప ఘట్టాలను, మధుర జ్ఞాపకాలను శాశ్వతంగా పదిలపరిచే ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లకు ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. లక్ష్మీ నగర్ కాలనీలో గల వారి కార్యాలయంలో స్థానిక ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ జీవితంలోని విలువైన క్షణాలను కెమెరాలో బంధించి, వాటిని చిరస్మరణీయంగా మార్చేది ఫొటోగ్రాఫర్లేనని కొనియాడారు. వ్యక్తిగత జీవితాల్లోనే కాకుండా సామాజిక కార్యక్రమాల్లోనూ ఫొటోగ్రాఫర్ల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారి వృత్తికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉన్నాయని తెలిపారు. ఫొటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారి సంక్షేమానికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం తరఫున తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ, ఫొటోగ్రాఫర్ల ఐక్యతకు, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నూతన కార్యవర్గ సభ్యులు, సీనియర్ ఫొటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, తిరుమల వెంకటేష్, మైత్రి యాదయ్య, మల్లేష్ యాదవ్, కృష్ణకాంత్ రెడ్డి , సతీష్ తో పాటు ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చయ్యపల్లిలో బోయని హనుమంతు మృతదేహానికి ఆల వెంకటేశ్వర్ రెడ్డి నివాళులు

### మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలం అచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన బోయని హనుమంతు మృతి చెందడంతో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు



నారాయణపేట, (సమయం ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలమట్టాలు తగ్గి వేసవిలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలున్న నేపథ్యంలో ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల, మిషన్ భగీరథ, భూగర్భ జల వనరులు, పశుసంవర్ధక తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. అక్టోబర్‌లోనే పలు ప్రాంతాల్లో బోర్లు ఎండిపోతున్నట్లు సమాచారం అందుతోందని, గతంలో ఏళ్ల తరబడి నీటిని అందించిన బోర్లు సైతం ప్రస్తుతం ఎండిపోతుండటం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. వేసవిలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాటి సామర్థ్యం, నీటి సరఫరా పరిస్థితులను సమీక్షించి, సమస్యాత్మక గ్రామాలు, తండాలను గుర్తించాలని సూచించారు. ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లతో పాటు అవసరమైన నిధుల అంచనాలను రూపొందించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, సమస్యలు తలెత్తిన వెంటనే సమన్వయంతో పరిష్కరించాలని స్పష్టం చేశారు. భూగర్భ జలమట్టాలు తగ్గుతున్నందున బోర్లను తిరిగి నీటితో నింపేందుకు చేపట్టే రీఛార్జ్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మంజూరైన పనులను వేగవంతం చేసి అవసరమైన సాంకేతిక సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. నీటి నిల్వలు, భూగర్భ జలమట్టాల పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, సాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరా కీలకమని పేర్కొంటూ, విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. నీటిపారుదల శాఖ అధికారులు నీటి వనరులు, సాగునీటి లభ్యతను పర్యవేక్షిస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వాహనాల శుభ్రతకు తాగునీటిని వృథా చేయడం, కుళాయిలను తెరిచి ఉంచడం వంటి చర్యలను నివారించేలా ప్రచారం చేయాలని సూచించారు. పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా నీటి సంరక్షణపై విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్‌ను ఆదేశించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులకు సూచించారు. రైతు వేదికలు, రైతు సదస్సుల ద్వారా నీటి పొదుపు, సాగు ప్రణాళికలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలను అమలు చేయాలని కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, విద్యుత్ శాఖ ఎస్ఈ నవీన్, నీటిపారుదల శాఖ డీఈఈ సాల్మన్, పశుసంవర్ధక శాఖ అధికారి జగదీశ్వరి, గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్, మిషన్ భగీరథ డీఈఈ రంగారావు, భూగర్భ జల వనరుల శాఖ అధికారి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం : మంత్రి వాకిటి శ్రీహరి







మక్తల్ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి అండర్-19 బాలబాలికల కరాటే పోటీలను మక్తల్ పట్టణంలో మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం







**(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్):** ఎన్నో ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదల నిరీక్షణకు తెరదించుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడంతో పాటు, ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని, అర్హులైన అనేక కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించడంలో అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. మహబూబ్‌నగర్‌లోని స్థానిక హైటెక్ ఫంక్షన్ హాల్‌లో మహబూబ్‌నగర్ గ్రామీణ మండలానికి చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువవుతాయని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పారదర్శకమైన విధానంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డిజిటల్ విధానంతో రేషన్ కార్డుల నిర్వహణ మరింత సులభతరమవడంతో పాటు, అర్హులైన పేదలకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా వ్యవస్థను బలోపేతం

- గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను దారుణంగా మోసం చేసింది
- అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు
- సన్నబియ్యం పంపిణీతో పేదల ఆకలి తీర్చుతున్నాం: ప్రభుత్వ విప్ యెన్నం

చేయడానికి అవకాశం ఉంటుందని వివరించారు. రేషన్ కార్డు అనేది కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఎంతో కీలకమని ఆయన అన్నారు. అందువల్ల అర్హులైన ఏ ఒక్క పేద కుటుంబం కూడా సంక్షేమానికి దూరం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించిన ప్రభుత్వ విప్, పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. కొత్త రేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు సకాలంలో పేదలకు రేషన్ కార్డులు అందించలేకపోయిందని విమర్శించారు. ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యతను అప్పటి ప్రభుత్వం విస్మరించిందని విమర్శలు గుప్పించారు. పేదలకు కనీస అవసరాలైన ఆహారం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడటంలో పాలకుల చిత్తశుద్ధి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తే పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తు చేశారు. గతంలో రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎదురుచూసిన అర్హులకు నేడు ప్రజా ప్రభుత్వం కార్డులు అందిస్తుడటం సంక్షేమ పాలనకు నిదర్శనమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పేద కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తూ వారి ఆహార భద్రతకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించడం ప్రజా ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని అన్నారు. సంక్షేమం అనేది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరినప్పుడే సంక్షేమ పాలనకు సార్థకత చేకూరుతుందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని, అలాంటి కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి నాయకులు మల్లు అనిల్ రెడ్డి ధర్మాపుర్ నరసింహారెడ్డి , శ్రీనివాస్ యాదవ్, గోవిందు యాదవ్, మోహన్ రెడ్డి, వాల్దాస్ ప్రతాప్ గౌడ్ , భాస్కర్ రెడ్డి, రవీందర్, వెంకటేష్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు మరియు డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు

**తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి: ప్రత్యేక అధికారి వి.పి. గౌతం**




మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో తాగునీటి కొరత నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వి.పి. గౌతం అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జూరాల, కల్వకుర్తి సాగునీటి పరిస్థితులు, విద్యుత్ సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ తాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## నేడు శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారి దర్శనానికి మంత్రి వాకిటి శ్రీహరి సంపత్ కుమార్...!

**అక్టోబర్ 16న పట్టు వస్త్రాల సమర్పణ**
**ఉదయం 09:00 గంటలకు ఆలయానికి రాక**

అలంపూర్ : దసరా శరన్నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర పశుసంవర్ధక మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గ, ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ (అక్టోబర్ 16, శుక్రవారం) ఉదయం 09:00 గంటలకు అలంపూర్‌లోని శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి, శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయానికి విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి , డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ దంపతుల సమేతంగా శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారికి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ పదాధికారులు, సర్పంచులు, మండల అధ్యక్షులు, అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పత్రికా మరియు మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, శాంతినగర్ నుంచి విజ్ఞప్తి చేశారు.

## DYFI తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



అమరచింత : ఈ నెల 24, 25, 26 తేదీలలో రంగారెడ్డి జిల్లా పోరాటాల గడ్డ ఇబ్రహీంపట్నంలో జరగనున్న DYFI తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల కరపత్రం అమరచింత బస్టాండ్ దగ్గర విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీ రాఘవేంద్ర మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతున్నదని, చదువుకున్న యువతకు తగిన ఉద్యోగాలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సమీక్ష జరగాలని, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇచ్చిన హామీని నెరవేర్చడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నియామకాలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్లు, పరీక్షలు, నియామక ప్రక్రియల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని నరేష్ పటేల్ అన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతకు పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని, దరఖాస్తుదారులకు రుణాలు, ఆర్థిక సహాయం అందించడంలో జాప్యం చేయకూడదని కోరారు. స్వయం ఉపాధితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోనూ యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని అన్నారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్యారంగ సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, స్వయం ఉపాధి, యువత హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై రాష్ట్ర మహాసభల్లో విస్తృతంగా చర్చించి, భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. యువత సమస్యల పరిష్కారం కోసం DYFI నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని, నిరుద్యోగ యువత తమ హక్కుల సాధన కోసం సంఘటితమై ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో యువజన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి DYFI తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభలు దోహదపడతాయని రాఘవేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షారుఖ్,ఐస్మాయిల్, అల్వాస్, శివ రుక్మదిన్, జాంగిర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన అలంపూర్ మాంటిస్సోరి విద్యార్థులు

**-అభినందించిన పాఠశాల డైరెక్టర్ కేఎన్ వి రవి ప్రకాష్**



జోగులాంబ గద్వాల్ జిల్లా, అక్టోబర్ 15 : అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో అక్టోబర్ 12 నుంచి 14 వరకు జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 హాకీ పోటీల్లో పాల్గొన్న 10 జిల్లాల నుండి వచ్చిన హాకీ జట్టులతో తలబడి ఘన విజయం సాధించిందిన మహబూబ్ నగర్ టీం ప్రథమస్థానం దక్కించుకుంది అని,మహబూబ్ నగర్ జిల్లా జట్టులో ఆడి ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి హాకీ జట్టుకు ఎంపికైన అలంపూర్ మాంటిస్సోరి పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి ప్రణవ్ తేజ, పదో తరగతి విద్యార్థి తరుణ్.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభచాటాలని అది దేహదారుఢ్యమే కాక మానసిక ఒత్తిడిని తగ్గించి చురుకుగా పిల్లలు ఉండడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కె.ఎన్.వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ.. జాతీయస్థాయి పోటీలకు మన విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.మరియు ఎంపికైన విద్యార్థులకు వారిని ప్రోత్సహిస్తూ,మెలకువలు నేర్పి సంసిద్ధులను చేసిన వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.మరియు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు..





# ఓటరు జాబితా నుంచి ఆసుపత్రి వార్డుల వరకు.. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు!

**ఎస్ఐఆర్ ప్రక్రియ, భూ రీసర్వేపై సమీక్ష.. రైతులకు సూచనలు, వైద్య సిబ్బందికి హెచ్చరికలు**

మహబూబాబాద్ జిల్లా; అక్టోబర్ 15 (వేకువ సమయం ప్రతినిధి): జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రజలకు అందుతున్న సేవల తీరును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ స్నేహ శబరిష్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండలంలోని బొద్దుగొండ, మదనాపురం గ్రామాల్లో పర్యటించి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ, భూముల రీ సర్వే పనులను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బొద్దుగొండ, మదనాపురం గ్రామాల్లో ఓటరు జాబితా సవరణ, పేర్ల చేర్పులు, మార్పుల ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చోటు కల్పించేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

**పారదర్శకంగా భూ రీ సర్వే చేపట్టాలి:** మదనాపురం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ముందస్తు సమాచారం అందించాలని, తమ భూముల హద్దులను ముందుగానే నిర్ధారించుకోవాలని సూచించారు. దీంతో సర్వే ప్రక్రియ సులభంగా, పారదర్శకంగా పూర్తవుతుందని పేర్కొన్నారు.



**పంట మార్పిడిపై రైతులకు సూచనలు:** ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని, నీటి వినియోగం తక్కువగా ఉండే పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. మండలంలో సాగునీరు, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అర్హులైన రైతులందరికీ పంట రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ఓటరు తుది జాబితాలో పేరుకు మరో అవకాశం:** ఈ ఏడాది నవంబర్ 9న ప్రకటించనున్న ఎస్ఐఆర్ ఓటరు తుది జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 సమర్పించవచ్చని తెలిపారు. ముసాయిదా జాబితాలో ఏఎస్‌డీడీ (గైర్హాజరు, వలస వెళ్లినవారు, మరణించినవారు, నకిలీ పేర్లు) కేటగిరీ కింద తొలగించిన ఓటర్లలో పొరపాటున తమ పేర్లు తొలగించబడ్డాయని భావించే వారు కూడా నిబంధనల ప్రకారం ఫారం-6 సమర్పించవచ్చని వివరించారు. ఈ రెండు రోజుల్లో ఫారం-6 సమర్పించిన అర్హులైన వారి పేర్లను నవంబర్ 9న ప్రకటించే తుది జాబితాలో చేర్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో దరఖాస్తులకు నిర్ణయించిన గడువు ముగిసిన నేపథ్యంలో, తాజాగా కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన పౌరులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

అనంతరం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పిల్లల వార్డు, మహిళల వార్డు, పురుషుల వార్డులను పరిశీలించారు. మందుల నిల్వ గది, ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ 'మీ ప్రమాణం' యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

చికిత్స పొందుతున్న చిన్నారులు, ఇతర రోగులను ఆప్యాయంగా పలకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిధిలోని అన్ని సబ్ సెంటర్లలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య కార్యక్రమాలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రజలకు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో ఎక్స్‌రే, ల్యాబ్‌తో పాటు ఇతర అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ చీర శ్రీనివాసులు, స్థానిక తహసీల్దార్ నాగభవాని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేష్ రెడ్డి, సర్వేయర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కలయా... నిజమా...? అసలు కథ ఏందీ !




షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం భవిష్యత్తుపై స్థానికంగా జరుగుతున్న ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. నియోజకవర్గంలోని కొన్ని మండలాలు భవిష్యత్తులో విడిపోయి హైదరాబాద్ శివారు నియోజకవర్గాల్లో కలవనున్నాయన్న ఊహాగానాలు ప్రజల్లో ఆసక్తితోపాటు సందేహాలను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న కొత్తూరు, నందిగామ, కేశంపేట ప్రాంతాల పేర్లు వినిపిస్తుండటంతో ఈ చర్చ మరింత వేడెక్కుతోంది. అయితే, ఈ ప్రచారానికి అధికారిక ఆధారాలు ఉన్నాయా? భారత ఎన్నికల సంఘం ఏమైనా ప్రకటన చేసిందా? అసలు డీలిమిటేషన్ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుంది? అన్న ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

**పుకార్లకు కారణమేంటి..?**

హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువగా ఉండటం, జాతీయ రహదారి అనుసంధానం, పారిశ్రామిక అభివృద్ధి, రియల్ ఎస్టేట్ విస్తరణ వంటి కారణాలతో షాద్‌నగర్ ప్రాంతంలో జనాభా, నివాస ప్రాంతాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొత్తూరు, నందిగామ పరిసరాల్లో పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భవిష్యత్తులో నియోజకవర్గాల సరిహద్దుల పునర్వ్యవస్థీకరణ జరిగితే స్థానిక ప్రాంతాల భౌగోళిక స్వరూపం మారుతుందన్న చర్చ మొదలైంది. అయితే, అభివృద్ధి పెరగడం లేదా జనాభా విస్తరించడం మాత్రమే ఒక మండలాన్ని మరో అసెంబ్లీ నియోజకవర్గంలో కలిపేందుకు అధికారిక నిర్ణయంగా పరిగణించలేం.

**ఎన్నికల సంఘం ఏం చెబుతోంది..?**

భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డీలిమిటేషన్ సమాచారం ప్రకారం, నియోజకవర్గాల సరిహద్దుల పునర్వ్యవస్థీకరణ అనేది చట్టబద్ధమైన ప్రక్రియ. ఇందుకు సంబంధిత చట్టాలు, రాజ్యాంగ నిబంధనలు, అధికారిక ఉత్తర్వులు ప్రాతిపదికగా ఉంటాయి. ఎన్నికల సంఘం ప్రచురించిన ప్రశ్నోత్తరాల్లో ప్రస్తుత నియోజకవర్గాల సరిహద్దులు 2001 జనాభా లెక్కల ఆధారంగా ఏర్పాటయ్యాయని, 2026 తర్వాత నిర్వహించే తొలి జనగణనకు సంబంధించిన గణాంకాలు ప్రచురితమయ్యే వరకు ప్రస్తుత సరిహద్దుల పునర్వ్యవస్థీకరణ తప్పనిసరి కాదని వివరించింది. అంటే, 2026 సంవత్సరం వచ్చినంత మాత్రాన వెంటనే నియోజకవర్గాల సరిహద్దులు మారిపోతాయని అర్థం కాదు. రాజ్యాంగంలోని 170వ అధికరణ, సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి పునర్వ్యవస్థీకరణకు అవసరమైన ప్రక్రియ, చట్టపరమైన నిర్ణయాలు కీలకంగా ఉంటాయి.

**షాద్‌నగర్ సరిహద్దులపై అధికారిక రికార్డు ఏం చెబుతోంది..?**

ఎన్నికల సంఘం ప్రచురించిన 2008 నియోజకవర్గాల సరిహద్దుల ఉత్తర్వుల్లో షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కొందుర్గ్, ఫరూఖ్‌నగర్, కొత్తూరు, కేశంపేట మండలాలు పేర్కొనబడ్డాయి. అయితే, ఆ ఉత్తర్వులు అప్పటి సరిహద్దులకు సంబంధించినవి. అనంతర పరిపాలనా మార్పులు, మండలాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలను ప్రస్తుత పరిస్థితులతో పోల్చేటప్పుడు తాజా అధికారిక రికార్డులను పరిశీలించాలి. ఈ పాత ఉత్తర్వుల ఆధారంగా కొత్తూరు, నందిగామ లేదా కేశంపేట మండలాలు భవిష్యత్తులో ఎక్కడ కలుస్తాయో నిర్ణయించలేం.

**కొత్తూరుకు ప్రత్యేక పోలీసు కార్యాలయం.. రాజకీయ సంకేతమా?**

కొత్తూరు పారిశ్రామిక ప్రాంతంగా విస్తరించడం, జనాభా పెరగడం, శాంతిభద్రతల నిర్వహణ అవసరాలు పెరగడం వంటి కారణాలతో పోలీసు పరిపాలనలో మార్పులు చేపట్టే అవకాశం ఉంటుంది. అయితే, ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయడం, పోలీసు పరిధిని మార్చడం లేదా రెవెన్యూ పరిపాలనా విభజనలు చేపట్టడం వల్ల అసెంబ్లీ నియోజకవర్గ సరిహద్దులు ఆటోమేటిక్‌గా మారవు.

**రాజకీయ వర్గాల్లో చర్చ !**

షాద్‌నగర్ నియోజకవర్గం రాజకీయంగా ప్రాధాన్యం కలిగిన ప్రాంతం. నియోజకవర్గ పరిధిలో మార్పులు చోటుచేసుకుంటే స్థానిక నాయకత్వం, పార్టీ శ్రేణులు, ఎన్నికల ప్రచార వ్యూహాలు, ప్రజాప్రతినిధుల పరిధిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

**ఓటర్లలో సందేహాలు.. అధికారిక స్పష్టతే పరిష్కారం !**

కొత్తూరు, నందిగామ, కేశంపేట ప్రాంతాల ప్రజలకు షాద్‌నగర్ పట్టణంతో వ్యాపార, విద్య, వైద్యం, పరిపాలనా సంబంధాలు ఉన్నాయి. భవిష్యత్తులో నియోజకవర్గాల సరిహద్దులపై ఏదైనా ప్రతిపాదన వస్తే అది స్థానిక ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న చర్చ సహజమే.

**ఇంకా ముసాయిదా ఎక్కడ..?**

అక్టోబర్ 15, 2026 నాటికి భారత ఎన్నికల సంఘం అధికారిక డీలిమిటేషన్ వెబ్‌పేజీ, అందుబాటులో ఉన్న సంబంధిత రికార్డులను పరిశీలించినప్పుడు షాద్‌నగర్ నియోజకవర్గాన్ని విభజిస్తూ లేదా కొత్తూరు, నందిగామ, కేశంపేట మండలాలను ఇతర నియోజకవర్గాల్లో కలుపుతూ జారీ చేసిన నిర్దిష్ట ముసాయిదా లేదా తుది ఉత్తర్వును గుర్తించలేకపోయాం. అందువల్ల ఈ మార్పులు ఖరారయ్యాయని చెప్పడానికి ఆధారం లేదు.

**తేల్చాల్సింది ప్రచారం కాదు .. అధికారిక ప్రకటన!**

షాద్‌నగర్ నియోజకవర్గం విడిపోతుందా? కొత్తూరు, నందిగామ, కేశంపేట మండలాల భవిష్యత్తు ఏమిటి? అనే ప్రశ్నలకు ప్రస్తుతానికి అధికారిక నిర్ణయంతో కూడిన సమాధానం లేదు. ఎన్నికల సంఘం లేదా సంబంధిత చట్టబద్ధ సంస్థ నుంచి స్పష్టమైన ప్రతిపాదన వెలువడే వరకు ఈ అంశాన్ని ప్రచారంగానే చూడాలి.

**పుకార్లతో గందరగోళం!?**

పుకార్లతో గందరగోళం పెంచడం కంటే.. అధికారిక సమాచారం కోసం వేచి చూడటమే సముచితం. షాద్‌నగర్ సరిహద్దులపై అసలు నిర్ణయం ఏదైనా ఉంటే దాన్ని తేల్చేది ప్రచారం కాదు.. చట్టబద్ధమైన ప్రక్రియే! ఇంకా చెప్పాల్సింది చాలా ఉంది.. చూడాల్సిందే మిగిలే ఉంది...!?..

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి బలం





హైదరాబాద్ : నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లిరాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి ప్రధాన బలమని పేర్కొంటూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వరంగల్ పట్టణంలోని కాజీపేట సత్యసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని, పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రామచందర్ నాయక్, భూక్య మురళీ నాయక్, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఖఖజూ చైర్‌పర్సన్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లు, డీసీసీ అధ్యక్షులు, పిసిసి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# జూబ్లీహిల్స్-ఎన్ఎఫ్‌సీఎల్ మధ్య రూ.1,090 కోట్లతో ఆరు వరుసల స్టీల్ ఫ్లైఓవర్



హైదరాబాద్, (సమయం ప్రతినిధి): హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, సిగ్నళ్లతో సంబంధం లేకుండా వాహనాల రాకపోకలు సాగించేందుకు జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వరకు రూ. 1,090 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆరు వరుసల ద్విదిశాత్మక స్టీల్ ఫ్లైఓవర్ కారిడార్ పనులను

## 4.3 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ పనులను పరిశీలించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బి. సంతోష్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి 4.3 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ సమయంలో ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తగ్గించేలా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. కేబీఆర్ పార్క్ ప్రధాన ప్రవేశ మార్గం, అగర్సేన్ జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ వద్ద అభివృద్ధి పనులను వేగవంతం చేసి, కేబీఆర్ పార్క్ పరిసరాల్లో వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు. ముగ్ధ జంక్షన్ నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వరకు ఫ్లైఓవర్ పునాదుల రూపకల్పనకు అవసరమైన భూగర్భ సాంకేతిక పరిశోధనలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముగ్ధ జంక్షన్ వరకు పునాది తవ్వకం పనులను వేగవంతం చేయడంతో పాటు, మరోవైపు ఉక్కు నిర్మాణ భాగాల తయారీ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# జర్నలిస్ట్ శేఖర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

నాగర్‌కర్నూల్ సమయం ప్రతినిధిఅక్టోబర్ 15: జర్నలిస్ట్ పోత్తూరు శేఖర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి,ఆరోపణలు ఎదుర్కొంటున్న గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటస్వామి డిమాండ్ చేశారు.జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ప్రజల పక్షాన ప్రశ్నించే కలాన్ని అణచివేయడం సహించేది లేదని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

**జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు ఆరోపణలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు చెందిన ఇద్దరు రైతుల వ్యవహారంలో భాగంగా, కరీంనగర్‌లో నివసిస్తూ 'ఏక్ దమ్ న్యూస్' ఈ-పత్రికను నిర్వహిస్తున్న నూకలమర్రి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ పోత్తూరు శేఖర్‌తో పాటు మరో జర్నలిస్ట్ సంపత్‌ను గంభీరావుపేట పోలీసులు తీసుకెళ్లినట్లు సమాచారం.ఈ క్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ ఇద్దరు జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా వారి శరీరాలపై గాయాలను గమనించిన న్యాయమూర్తి వాంగ్మూలాలను నమోదు చేసుకున్నట్లు సమాచారం. వారిని రిమాండ్‌కు పంపకుండా ఆసుపత్రికి తరలించాలని ఆదేశించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఇద్దరూ కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

**జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి**

విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలని వెంకటస్వామి ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులు నిర్భయంగా విధులు నిర్వహించే వాతావరణాన్ని కల్పించాలని, శేఖర్ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి,ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీజేవైఎం మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మెట్టు సంజయ్ కుమార్ యాదవ్

**పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తా: మెట్టు సంజయ్**



కీసర సమయం ప్రతినిధి, అక్టోబర్ 15 : కీసర: కీసర మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు మెట్టు సంజయ్ కుమార్ యాదవ్ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనకు ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో జిల్లాలో యువ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించి, ప్రోత్సహించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ పటేల్, కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి, తిరుమల రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు అమరం మోహన్ రెడ్డి, తిరువెంగల లక్ష్మి, గోనె శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగం అర్జున్, కీసర మండల అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్‌తో పాటు పలువురు జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, యువతను సంఘటితం చేయడానికి అంకితభావంతో పనిచేస్తానని సంజయ్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# మలి దశ ఉద్యమకారుల దీక్షకు బీఎస్పీ నాయకుల మద్దతు తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు దార్ల శివరాజ్‌తో

**తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి: బీఎస్పీ**



మహబూబాబాద్ జిల్లా: అక్టోబర్ 15 (వేకువ సమయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట తెలంగాణ మలి దశ కళాకారుల సమితి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఒకరోజు రిలే నిరాహార దీక్షకు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర నాయకులు, తెలంగాణ మలి దశ ఉద్యమకారులు మద్దతు తెలిపారు.ఈ దీక్షకు మద్దతుగా తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు దార్ల శివరాజ్‌తో పాటు బీఎస్పీ నాయకులు బానోతు గణేష్, అజ్మీరా సురేష్, హర్కవత్ మధు పాల్గొన్నారు. దీక్ష చేపట్టిన కళాకారులు, ఉద్యమకారులకు వారు సంఘీభావం ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కళాకారులు, ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మద్దతు తెలిపిన నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులు, ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు.

# చిన్నారి కృతిక కుటుంబానికి 1 లక్ష ఆర్థిక సాయం అందించిన తీన్మార్ మల్లన్న

నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ మండలం, కుమ్మెర గ్రామం రజక కుటుంబానికి చెందిన గణేష్ కుమార్తె చిన్నారి కృతిక రెడ్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అండగా నిలిచారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా నాగర్ కర్నూల్ చేరుకున్న తీన్మార్ మల్లన్న గణేష్ కుటుంబానికి 1,00,000 ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, భవిష్యత్తులో నాగర్ కర్నూల్ ఎస్సీ రిజర్వేషన్ వస్తే చిన్నారి కృతిక తల్లికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ (TRP) తరఫున ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ ఇస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు శానిటేషన్ కిట్లు ఎంతో ఉపయోగకరం : దేవరకద్ర ఎమ్మెల్యే







దేవరకద్ర : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్కే గార్డెన్స్ లో పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని కార్మికులకు శానిటేషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వేల కట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా వారు చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు చేపట్టే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ కల్పించడం, విధి నిర్వహణలో వారి ఆరోగ్య భద్రతను మెరుగుపరచడం, పరిశుభ్రతకు అవసరమైన రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచడం ఈ శానిటేషన్ కిట్ల పంపిణీ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కార్మికులు ఈ శానిటేషన్ కిట్లను సద్వినియోగం చేసుకుంటూ తగిన రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. పట్టణ పరిశుభ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్మికుల ఆరోగ్యం, భద్రత కు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి, గౌరవించాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.

## మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పారామెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇంటర్ ఉత్తీర్ణులకు అవకాశం.. ఒక్కో కోర్సులో 30 సీట్లు**

**ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలి**

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 15 (వేకువ సమయం ప్రతినిధి): మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

**ఒక్కో కోర్సులో 30 సీట్లు**

ప్రభుత్వ వైద్య కళాశాలలో డి.ఎం.ఎస్.టి, డి.ఇ.సి.జి కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఈ రెండు కోర్సుల్లో ఒక్కోదానికి 30 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.

ఈ నెల 24 చివరి తేదీ అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ www.tgpmb.telangana.gov.in ద్వారా అక్టోబర్ 24వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింట్‌అవుట్‌తో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు, స్వయంగా ధృవీకరించిన జిరాక్స్ కాపీల ఒక సెట్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, రూ.100 నగదు రుసుమును జతచేసి అదే తేదీ సాయంత్రం 5 గంటలలోపు మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

**తప్పుడు సమాచారం ఇస్తే దరఖాస్తు తిరస్కరణ**

దరఖాస్తులో తప్పుడు సమాచారం నమోదు చేసినా, అవసరమైన ధ్రువపత్రాలను జతచేయకపోయినా దరఖాస్తులను తిరస్కరిస్తామని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. దరఖాస్తు ఫారం, పూర్తి నిబంధనలు, ఇతర వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## లలితా దేవి అలంకరణలో వాసవి మాత దర్శనం ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎస్పీ దంపతులు



నాగర్ కర్నూల్, సమయం ప్రతినిధి అక్టోబర్ 15 : జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నాడు వాసవి కన్యకాపరమేశ్వరి మూలవిరాట్ కు శ్రీ లలితా దేవి అలంకరణ చేపట్టారు. ప్రాత:కాల పూజలలో భాగంగా దంపతీయుక్తంగా ఉత్సవమూర్తికి విశేష అభిషేకాలను నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ దంపతులు పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు వారిని ఆలయ అధ్యక్షులు మిడిదొడ్డి అంజయ్య ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు తోపాటు ఆర్యవైశ్య నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అనంతరం దంపతులను సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ సుఖసంతోషాలతో జీవించాలని కోరారు అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం జరిగిన పూజా కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొనగా ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ ఉత్సవ విగ్రహాలకు గణపతి సుబ్రహ్మణ్యం దుర్గ సరస్వతి లక్ష్మి హోమాలను పూర్ణాహుతి నిర్వహించి మహా నీరాజనం సమర్పించారు సాయంకాల ప్రదోష పూజ అనంతరం ఉత్సవ విగ్రహాలకు హారతి పల్లకి సేవ డోలో ఉత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘాలు ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా రైతుల కృషి అభినందనీయం..

## వ్యవసాయ రంగంలో మహిళలు మరింత రాణించాలి : ఎమ్మెల్యే జియంఆర్





వనపర్తి : వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మదనపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా రైతు దినోత్సవ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (GMR) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో మహిళా రైతులు అందిస్తున్న సేవలను, వారి కృషిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేస్తూ మెరుగైన దిగుబడులు సాధించడంతోపాటు, ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతులను ఎమ్మెల్యే జియంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళా రైతుల కృషి దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఒక వైపు కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే వ్యవసాయంలోనూ రాణిస్తూ, ఆధునిక సాగు పద్ధతులను అనుసరిస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్న మహిళా రైతుల సేవలు అభినందనీయమని అన్నారు. మహిళా రైతులు సంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు, పండ్ల తోటలు, ఇతర ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు పద్ధతులను అందిపుచ్చుకోవడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించడంతోపాటు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని తెలిపారు. మహిళా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వ్యవసాయ రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం అందరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా రైతులు సాధిస్తున్న విజయాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని, వారి కృషిని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా రైతు దినోత్సవం సందర్భంగా మహిళా రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యవసాయ రంగంలో వారు మరింత అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే జియంఆర్ ఆకాంక్షించారు.

# వ్యవసాయ రంగానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలి...

**కరెంట్ కోతలు ఎండిపోతున్న పంటలపై మీడియా సమావేశం బాసు హనుమంతు నాయుడు**



గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు గారి స్వగృహం నందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కరెంట్ కోతలు ఎండిపోతున్న పంటలపై మీడియా సమావేశం నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మండి పడ్డారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ వ్యవసాయ రంగానికి నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుతం పొట్ట దశలో ఉన్న వరికి నీరందడం ఎంతో ముఖ్య మని, కొన్ని రోజులుగా విద్యుత్ కోతలు విధిస్తుండడంతో పంటలు ఎండిపోయి అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. బోర్లు, బావుల కింద సాగవుతున్న కొద్దిపాటి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వాపోయారు. రోజంతా కలిపితే 6 నుంచి 7గంటల కరెంట్ సరఫరా కావడం లేదని, అందులో అప్రకటిత కోతలు విధిస్తున్నారని మండి పడ్డారు. లోవోల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోతున్నాయని అన్నారు. రేవంత్ ప్రభుత్వం వచ్చినంక పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరానికైనా కొత్తగా సాగునీరు ఇచ్చారా? ఒక్క చెక్‌డ్యామ్ కట్టారా? ఒక్క చెరువునైనా బాగుచేశారా? అని ప్రశ్నించారు. నెట్టెంపాడు ప్రాజెక్టుల్లో 24 గంటలు నడుపాల్సిన మోటర్లను 7-8 గంటలే నడిపి నీళ్లు ఎత్తకపోవడం వల్ల చివరి ఆయకట్టుకు నీళ్లందక పంటలు ఎండిపోయి జనం వలసబాట పట్టారని ఆందోళన వ్యక్తంచేశారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులను, వాటి మోటర్లను కూడా నడుపడం కాంగ్రెస్‌కు చేతకావడం లేదని మండిపడ్డారు. కరెంట్ కోతల వల్ల పంటలు ఎండిపోతున్న రైతులకు తక్షణ సహాయం అందించాలి. కాలిపోయిన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మతు చేయాలి. విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు నిల్వలు, సరఫరా పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి. విద్యుత్ అధికారులపై చర్యలతో సరిపెట్టకుండా, ప్రభుత్వ స్థాయిలో జరిగిన ప్రణాళికా లోపాలపై సమీక్ష జరపాలి. రైతులకు నిరంతర విద్యుత్ అందించే కార్యాచరణను గడువుతో ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయని యెడల బిఆర్ఎస్ పార్టీ తరుపున రైతుల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మీకాంత్ రెడ్డి, అల్లపాడు ప్రతాపు, శేఖర్ నాయుడు, తిమ్మప్ప గౌడ్, వెంకటేష్ నాయుడు, రాము, తిమ్మప్ప, మహేష్, లక్ష్మణ, రంగస్వామి, అంపన్న, వీరేష్, మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యం







**రూ.25 లక్షల ముడా నిధులతో నిర్మించిన మెప్మా అదనపు భవనం ప్రారంభం దసరా సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు సొంత ఖర్చులతో చీరల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

(సమయం ప్రతినిధి మహబూబ్నగర్ ) మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాల అభివృద్ధికి తోడ్పడేలా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని మెప్మా కార్యాలయ ప్రాంగణంలో ముడా నిధులు రూ. 25 లక్షలతో నిర్మించిన మెప్మా అదనపు భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో యువత, మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకుంటే మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యంగా 'మహబూబ్‌నగర్ ఫస్ట్' ఆధ్వర్యంలో వివిధ స్వయం ఉపాధి రంగాల్లో ఉచిత సాంకేతిక, వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, సొంతంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతోపాటు తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలను మరింత పెంచేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఉపాధి మార్గాలుగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల అభ్యున్నతి, యువతకు ఉపాధి కల్పన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తామని స్పష్టం చేశారు. దసరా పండుగను పురస్కరించుకుని మహిళా సంఘాల సభ్యులకు తన సొంత ఖర్చులతో చీరలను అందజేశారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సీజే బెనహర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, మెప్మా ప్రాజెక్టు అధికారులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో మహిళా రైతులదే కీలక పాత్ర.. ఘనంగా సన్మానం



కీసర సమయం ప్రతినిధి: షామీర్‌పేట్: వ్యవసాయ రంగంలో మహిళా రైతులు అందిస్తున్న సేవలను గుర్తించి, వారి కృషిని గౌరవించే లక్ష్యంతో మహిళా రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని షామీర్‌పేట్‌లోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో మహిళా రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను అధికారులు కొనియాడుతూ, వారి సేవలను అభినందించారు. వ్యవసాయం అనగానే పంటల సాగు మాత్రమే కాకుండా, విత్తనాల ఎంపిక, నాట్లు వేయడం, ఎరువుల వినియోగం, కలుపు నివారణ, పంటల సంరక్షణ, దిగుబడుల పెంపు వంటి అనేక కీలక కార్యకలాపాల్లో మహిళా రైతులు విశేషంగా కృషి చేస్తున్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే వ్యవసాయ పనుల్లో చురుకుగా పాల్గొంటూ కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఆహార ఉత్పత్తి పెంపు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలోనూ మహిళా రైతుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**ఆధునిక వ్యవసాయ పద్ధతులతో మరింత అభివృద్ధి**

మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా మహిళా రైతులు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. వ్యవసాయ శాఖ అందించే ప్రభుత్వ పథకాలు, సాంకేతిక సూచనలు, శాస్త్రీయ సాగు విధానాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచుకోవచ్చని తెలిపారు. పంటల సాగులో మెరుగైన పద్ధతులను పాటిస్తూ పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

**మహిళా రైతుల కృషికి గుర్తింపు**

వ్యవసాయ రంగంలో మహిళలు చేస్తున్న సేవలను గుర్తించి వారిని సత్కరించడం ద్వారా మరింత ప్రోత్సాహం లభిస్తుందని, మహిళా రైతుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు సరసం లక్ష్మీ, వంగేటి సమత, బాలమణి తదితరులను సన్మానించి, వ్యవసాయ రంగంలో వారు అందిస్తున్న సేవలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా రైతుల కృషికి గుర్తింపు లభించడంతో పాటు, వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని మరోసారి చాటిచెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, షామీర్‌పేట్, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా.

## గోకుల యాదవ సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



మహబూబ్ నగర్ : నూతనంగా ఎన్నికైన గోకుల యాదవ సంఘం కార్యవర్గ సభ్యులను అధ్యక్షులు పార్వతి సుజిత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జోగు గంగన్న యాదవ్, కోశాధికారి పశువుల చంద్రశేఖర్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.లి నూతనంగా ఎన్నికైన గోకుల యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పగించడం ద్వారా సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందని, సంఘంలోని ప్రతి ఒక్కరి సహకారంతో యాదవ బంధువులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. యాదవ సంఘం ఐక్యతను చాటుతూ, సమాజంలోని కుల బాంధవుల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేయాలని పేర్కొన్నారు. యాదవ సంఘం అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోకుల యాదవ సంఘం పెద్దలు డిసిసి ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, కార్పొరేటర్ రఘు యాదవ్, ముఖ్య నాయకులు, యాదవ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నకిలీ గాళ్లకు దడ పుట్టిస్తున్న నేషనల్ ఎస్సీ కమిషన్

హైదరాబాద్, : తెలంగాణలో కలకలం రేపుతున్న నకిలీ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాల వ్యవహారంపై జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ మళ్లీ ఒకసారి కొరడా ఝులిపించింది. ఇతర వెనుకబడిన తరగతులకు (ఓబీసీ) చెందిన కురుమ / కురుబ కులానికి చెందిన వారు ఎస్సీ కులమైన మాదాసి కురువ / మాదారి కురువ పేరుతో నకిలీ పత్రాలు పొందుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై కమిషన్ సీరియస్ అయింది.

ఈ మేరకు కమిషన్ పరిశోధన అధికారి డి. వర ప్రసాద్ 12-10-2026 తేదీతో ఫైల్ నంబర్: ఎస్ఎస్ డబ్ల్యూ-1/బిఈ/టిజి/2026/338055 ద్వారా అత్యవసర లేఖను జారీ చేశారు. ఆ లేఖను లినాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లకు పంపించారు.

**వార్త నిర్భయం కథనాన్ని సుమోటోగా స్వీకరణ:**

ఇంతకు ముందు వార్త నిర్భయం రాసిన కథనాన్ని కమిషన్ 15-09-2026 న సుమోటోగా స్వీకరించింది. దాని ఆధారంగా విచారణ జరిపి 16 మంది నకిలీ సర్టిఫికెట్లదారులను గుర్తించింది. అయితే 16 మందితోనే ఆగకుండా మిగతా నకిలీలందరి భరతం పట్టేందుకు ఇప్పుడు పూర్తి స్థాయిలో మళ్లీ కఠిన ఆదేశాలు జారీ చేసింది.

**కమిషన్ లేఖలోని అసలు ఆరోపణలు:**

కురుమ (ఓబీసీ) కులస్తులు మాదాసి కురువ (ఎస్సీ) సర్టిఫికెట్లు అక్రమంగా పొంది, ఆ సర్టిఫికెట్లతో నీట్ ద్వారా ఎంబీబీఎస్ సీట్లు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతున్నారని ఫిర్యాదులు వచ్చాయి. రాజ్యాంగంలోని 338 వ అధికరణం ప్రకారం కమిషన్ దీనిపై స్వయంగా విచారణ ప్రారంభించింది.

**హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డిలపై ప్రత్యేక నిఘా:**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసులు తమ సొంత జిల్లాలో కాకుండా హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో అక్రమంగా ఎస్సీ సర్టిఫికెట్లు పొందుతున్నారని కమిషన్ గుర్తించింది. ఈ మూడు జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించింది.

**కలెక్టర్లకు కమిషన్ ఇచ్చిన 4 కీలక ఆదేశాలు:**

1. వంశపారంపర్య పత్రాల తనిఖీ: దరఖాస్తుదారు తన తండ్రి లేదా తాత ఎస్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా చూపించాలి. దానిని జారీ చేసిన అధికారి వద్ద సరిచూడాలి.
2. విద్యా రికార్డుల పరిశీలన: బదిలీ ధృవీకరణ పత్రంలో (టీసీ) కులం నమోదులో మొదటి నుంచి "మాదాసి కురువ" అని ఉందో లేదో చూడాలి.
3. ఇతర జిల్లాల సర్టిఫికెట్లపై క్రాస్ వెరిఫికేషన్: వేరే జిల్లాల్లో సర్టిఫికెట్ పొందిన వారి విషయంలో వారి సొంత జిల్లా అధికారులతో క్రాస్ వెరిఫికేషన్ చేయాలి.
4. క్షేత్రస్థాయి విచారణ: రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు క్షేత్ర స్థాయికి వెళ్లి ఆ వ్యక్తి నివాసం, సామాజిక నేపథ్యం, అంటరానితనం, సామాజిక వివక్ష లాంటి ఎస్సీ కులానికి ఉండాల్సిన 4 ప్రధాన లక్షణాలను పరిశీలించాలి. కేవలం ఒక్క పత్రం ఆధారంగా ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వొద్దని, అర్హత పూర్తిగా నిర్ధారణ అయితేనే ఇవ్వాలని, నిబంధనలను కఠినంగా మరియు వెంటనే అమలు చేయాలని కమిషన్ ఆదేశించింది.

## పేదల పక్షాన పోరాడిన ప్రజావీరుడు పండుగ సాయన్న స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం



మక్తల్ : అన్యాయాన్ని ఎదిరించి పేదల పక్షాన నిలిచి అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజావీరుడు పండుగ సాయన్న జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర క్రీడా , పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ మండలం ముస్లాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పండుగ సాయన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**పేదల ఆకలి తీర్చిన ప్రజావీరుడు:** పండుగ సాయన్న కేవలం ముదిరాజ్ సామాజిక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిలిచిన ప్రజానాయకుడని మంత్రి పేర్కొన్నారు. ధనవంతులు, భూస్వాములు, పెత్తందారుల దోపిడీని ఎదిరించి వారి ఆధిపత్యానికి సవాల్ విసిరిన ధైర్యశాలి సాయన్న అని కొనియాడారు. ఉన్నవారి సంపదను పేదలకు పంచి, ఆకలితో అలమటించే నిరుపేదలకు అండగా నిలిచిన మహనీయుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. అందుకే ఆయనను ప్రజలు తెలంగాణ రాబిన్‌హుడ్‌గా గుర్తించారని అన్నారు.

**నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాటం**

పాలమూరు ప్రాంతానికి చెందిన పండుగ సాయన్న 19వ శతాబ్దంలో భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, అధికారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజావీరుడిగా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని మంత్రి గుర్తుచేశారు. పేదల హక్కుల కోసం నిలబడిన ఆయనను అణచివేయడానికి అప్పటి ఆధిపత్య శక్తులు కుట్రలు పన్ని నిజాం పాలనలో ఆయనకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. సాయన్న వీరగాథలు నేటికీ జానపద కళారూపాలు, ప్రజల కథల్లో సజీవంగా నిలిచి ఉన్నాయని తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గం ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. యువత విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, రాజకీయ చైతన్యంతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం గొప్ప విషయమని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ముదిరాజ్ సామాజిక వర్గం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహనీయుల చరిత్రకు గుర్తింపు ఇవ్వడం ద్వారా వారి త్యాగాలు, పోరాటాలు, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి భావితరాలకు చేరుతుందని పేర్కొన్నారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలన్న నిర్ణయం ఆయనకు దక్కిన సముచిత గౌరవమని అన్నారు. పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజంలోని పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముస్లాయిపల్లిలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్న మంత్రి, ఈ విగ్రహం గ్రామ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఆయన చరిత్రను గుర్తుచేసే స్ఫూర్తి కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. మహనీయుల ఆశయాలను గౌరవిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.

# సమాజానికి రెడ్‌క్రాస్ సేవలు ఎంతో అవసరం








**పేదలకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు**
**టీటీడీ కల్యాణ మండపం సమీపంలో అత్యాధునిక భవన నిర్మాణానికి స్థలం**
**నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ప్రభుత్వ విప్**

(సమయం ప్రతినిధి, మహబూబ్‌నగర్): ఆపత్కాలంలో ప్రజలకు అండగా నిలుస్తూ, సమాజానికి రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న మానవీయ సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ రెడ్‌క్రాస్ సొసైటీని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. స్థానిక తెలంగాణ చౌరస్తా సమీపంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో గురువారం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు పొందిన రెడ్‌క్రాస్ సొసైటీకి ఘనమైన చరిత్ర, ప్రత్యేకమైన ప్రతిష్ట ఉన్నాయని పేర్కొన్నారు. ఆ ప్రతిష్టను మరింత పెంపొందించేలా నూతన కార్యవర్గ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నిస్వార్థ సేవలను విస్తృతం చేస్తూ మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ విభాగాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలపాలని సూచించారు. రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తృతం చేసేందుకు నగరంలోని టీటీడీ కల్యాణ మండపం సమీపంలో అన్ని ఆధునిక సదుపాయాలతో విశాలమైన భవనాన్ని నిర్మించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య పరీక్షలు అందించేందుకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అత్యాధునిక డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రజలకు వైద్య, మానవతా సేవలను నిరంతరం అందిస్తూ, అవసరమైన వారికి అండగా నిలవడమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై రెడ్‌క్రాస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, చైర్మన్



రవికుమార్, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, నాయకులు రియజుద్దీన్ , సతీష్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## బిజినేపల్లికి చేరుకున్న తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార యాత్ర



బిజినేపల్లి, అక్టోబర్ 15: బీసీ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్ర గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా బిజినేపల్లికి చెందిన ముదిరాజ్ సంఘం, తెలంగాణ సాగర సంఘం, MRPS, VRA సంఘాల నాయకులు తీన్మార్ మల్లన్నను కలిసి ఆయన చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్రకు సంపూర్ణ మద్దతు, సంఘీభావాన్ని ప్రకటించారు,అలాగే పలు సమస్యలతో కూడిన వినత పత్రాలను మల్లన్న గారికి అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీల రాజకీయ సాధికారత కోసం తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్రకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయా సంఘాల నాయకులు తెలిపారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న ఈ యాత్రకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. అనంతరం బిజినేపల్లిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో తీన్మార్ మల్లన్న పాల్గొని బీసీ వర్గాలను ఉద్దేశించి ప్రసంగించారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన వంటి అంశాల గురించి మల్లన్న మాట్లాడారు. బీసీ రాజ్యాధికార యాత్రకు బిజినేపల్లిలో వివిధ సామాజిక సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజ్యాధికార సాధన లక్ష్యంగా కొనసాగుతున్న పాదయాత్రకు ఆయా సంఘాల మద్దతు మరింత బలాన్ని చేకూర్చింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, ముదిరాజ్, సాగర,MRPS సంఘాల నాయకులు, వీఆర్ఏలు,బిజినేపల్లి మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు హరీష్ రావు ఆదేశాల మేరకు ఆర్థిక సాయాన్ని అందించిన బిఆర్ఎస్ ఇంచార్జి

గద్వాల : గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామంలో కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లాలో జరిగిన భారత మాల రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను బాసు హనుమంతు నాయుడు పరామర్శించి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హరీష్ రావు సూచన మేరకు బాధితులకు ఆర్థిక సాయాన్ని అందించారు....రాబోయే రోజుల్లో గాయపడిన క్షతగాత్రులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు....ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## NHM ఉద్యోగుల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సంఘీభావం

**డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

నాగర్‌కర్నూల్ సమయం ప్రతినిధి అక్టోబరు 15: జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కోరారు. NHM ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్య, ఆరోగ్య సేవల్లో NHM ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. ఏళ్లుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని కోరారు. అర్హులైన ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేతనాల పెంపు, ఇతర సర్వీసు ప్రయోజనాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి, వారు తిరిగి విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



కార్యక్రమంలో NHM JAC జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్, హైమావతి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గౌస్ పాషా, కల్పన, సమన్వయ కర్త ప్రవీణ్, భీముడు రామకృష్ణారెడ్డి, డాక్టర్ రాజు, డాక్టర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిపై తెలంగాణ ప్రజలకున్న ఆరాధనా భావానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుంది

వనపర్తి, సమయం ప్రతినిధి : వనపర్తి జిల్లా ఐడీఓసీ ప్రాంగణంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ప్రకృతిపై వారికున్న ఆరాధనా భావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలు మహిళల మధ్య ఐక్యతను, పరస్పర ఆత్మీయతను పెంపొందిస్తాయని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పండుగలను సమష్టిగా జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత, సంతోషం మరింత పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ



నృత్యాలు చేశారు. మహిళల సందడి, బతుకమ్మ పాటలతో ఐడీఓసీ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల ఓట్లు కీలకం : మాజీ ఎమ్మెల్యే





దేవరకద్ర : పట్టభద్రుల ఎన్నికల ఓట్లు కీలకమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో రాయిని పేట్, సంకిరెడ్డి పల్లి, ఈదుల బావి తండా, కానాయపల్లి గ్రామ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, యువ నాయకురాలు ఆల ప్రీతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్ వ్యతిరేక విధాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేల కోట్లు ప్రజలకు ఇవ్వాలంటే గుండె దైర్యం ఉండాలని కెసిఆర్ గారికి ఆ దైర్యంతో రైతు భీమా, కల్యాణ లక్ష్మి, రైతు బందులాంటి పథకాలు అమలు చేశాడని తెలిపారు. పేద ప్రజల దగ్గర ఉండి వారి కష్టాలు చూసిండు కాబట్టే కెసిఆర్ ఈ పథకాలు అమలు చేశాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరు కురుమూర్తి స్వామి మీద ఒట్టు వేసి 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామ ని చెప్పి 1000 రోజులు అవుతున్న ఏ ఒక్క హామీ హమాలు కావడం లేదని విమర్శించారు. ప్రజలు కోపంగా ఉన్నారు, పట్టభద్రుల ఎన్నికల్లో కీలకంగా పని చేస్తే గెలుపు మనదే అని అన్నారు. కాంగ్రెస్ వైపల్యాలు ప్రజలకు వివరించండి, రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కెసిఆర్ నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త పని చేయలే... వచ్చే ఎన్నికల్లో రాబోయేది బిఆరెస్ ప్రభుత్వం అదే కసితో పని చేయలే, ప్రజల్లో కెసిఆర్ మీద ఉన్న అభిమానం ఇంకా చాలా ఉంది ఈ సారి తప్పనిసరిగా కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్తను ఇబ్బందులకు గురి చేసి కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారో వాటన్నిటికీ త్వరలో సమాధానం చెప్తామని తెలిపారు. వచ్చేది మన ప్రభుత్వమే మన సర్పంచులకు రెండంతలు నిధులు ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.






# కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను ప్రభుత్వం తగ్గించడం దుర్మార్గమైన చర్య

మహబూబ్‌నగర్ : జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపం వద్ద జాతీయ హెల్త్ మిషన్ (NHM) జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ హాజరై ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.....రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా ఉద్యోగుల వేతనాలను పెంచుతూ పోతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో చీఎవీ లో పని చేసే వారికి వేతనాలను తగ్గించడం వారిని అవమాన పరచడమే, ఇది దుర్మార్గమైన చర్య. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ప్రకారం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలి.కానీ వారి వేతనాలను ఏజెన్సీలకు అప్పగించడం సరైన పద్ధతి కాదు. రాష్ట్రంలో సుమారు 17 వేల మంది చీఎవీ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ANMలు, స్టాఫ్ నర్సులు, ఇతర సహాయక సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తూ నాలుగున్నర కోట్ల మంది ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర




పోషిస్తున్నారని అన్నారు.శిశు మరణాల రేటును అందించడంలో NHM ఉద్యోగుల సేవలు ఎంతో తగ్గించడంలో, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు కీలకమన్నారు.కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సిబ్బంది ప్రజలకు అండగా నిలిచి, ధైర్యాన్ని నింపి, ప్రాణాలను కాపాడేందుకు విశేషంగా కృషి చేశారని అన్నారు.సంవత్సరాల తరబడి సేవలందిస్తున్న NHM ఉద్యోగుల వేతనాలను తగ్గించడం దుర్మార్గమైన చర్య అని, దీని వల్ల ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 20 ఏళ్లుగా సేవలందించిన ఉద్యోగులను సైతం విధుల నుంచి తొలగించడం బాధాకరమని, వారి సేవలను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. చీఎవీ ఉద్యోగులకు ఇలాంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతోనే గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా పీఆర్సీ ఇవ్వడం జరిగింది. వారి వేతనాలు డబుల్ చేయడం జరిగింది.NHM ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వారికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డా. సునీల్ కుమార్, డా ప్రవీణ్ కుమార్, అభినయ్, డా. ప్రీతి, డా. అక్షయ్, డా. వనజ, మంగ, ప్రవీణ, అనిత మరియు తదితరులు పాల్గొన్నారు.

## సక్సెషన్ కోసం రూ.5 లక్షల డిమాండ్.. రూ.2.50 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన ముగ్గురు రెవెన్యూ సిబ్బంది!

**కీసర తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు.. డిప్యూటీ తహసీల్దార్ సహా ముగ్గురి పట్టివేత**

కీసర సమయం ప్రతినిధి: అక్టోబర్ 15 కీసర: సక్సెషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేశారనే ఆరోపణల నేపథ్యంలో, తొలివిడతగా రూ.2.50 లక్షలు తీసుకుంటుండగా కీసర తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ముగ్గురు రెవెన్యూ సిబ్బందిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. కీసరకు చెందిన పన్నాల బుచ్చిరెడ్డి భార్య పన్నాల సుశీల ఇటీవల మృతి చెందారు. ఆమె పేరుపై కీసర రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 183, 184లో ఉన్న మూడు ఎకరాల భూమికి సక్సెషన్ చేయించుకునేందుకు ఆమె కుమారుడు పన్నాల గిరిధర్‌రెడ్డి సంబంధిత రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించారు. అయితే, సదరు భూమి 22ఏ జాబితాలో ఉందని, సక్సెషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి డిప్యూటీ తహసీల్దార్ సందీప్‌రెడ్డి రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. భూమిని 22ఏ జాబితా నుంచి తొలగించేందుకు తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఆర్డీవో కార్యాలయం లోనూ డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని బాధితుడికి చెప్పినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో బాధితుడు గిరిధర్‌రెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు తొలి విడతగా రూ.2.50 లక్షలను తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్‌రెడ్డికి అందజేసినట్లు సమాచారం. అనంతరం ఆయన ఆ నగదును రికార్డు అసిస్టెంట్ బాలకృష్ణకు అందజేయగా, బాలకృష్ణ డిప్యూటీ తహసీల్దార్ సందీప్‌రెడ్డి గదిలోకి వెళ్లి ఆయన బ్యాగులో డబ్బులు పెడుతున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిసింది.ఈ ఘటనలో డిప్యూటీ తహసీల్దార్ సందీప్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్‌రెడ్డి, రికార్డు అసిస్టెంట్ బాలకృష్ణను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు ఏసీబీ డీసీపీ ఆనంద్‌కుమార్ వివరాలు వెల్లడించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందాల్సిన సేవల కోసం లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనకు సంబంధించి ఏసీబీ అధికారుల తదుపరి విచారణలో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ:చింతపల్లి: అక్టోబర్ 15 (సమయం ప్రతినిధి): వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచించారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (FPO) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.

**వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి**

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షాలు, నీటి లభ్యతపై ప్రభావం పడుతున్నందున రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు వేరుశనగ, మినుములు, పెసర, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే అవకాశాలను పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే పంటల సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

**రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు**

రైతులు వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకుని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేపట్టాలని సూచించారు. దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి మాట్లాడుతూ పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో



ఉంచుకుని వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు.

**రైతులకు అండగా ప్రభుత్వం**

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా, వ్యవసాయ శాఖ ద్వారా అవసరమైన సలహాలు, సూచనలు అందేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. రైతులు విత్తన శుద్ధి, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ వంటి అంశాల్లో వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించాలని తెలిపారు. వ్యవసాయ రంగం బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈయొక్క కార్యక్రమంలో సంబంధిత అధికారులతోపాటు దొంతం అలివేలు సంజీవరెడ్డి, జటావత్ హరినాయక్, కొండూరి పవన్ కుమార్, ముచ్చర్ల గిరి, అంగిరేకుల నాగభూషణం, ఎరుకల వెంకటయ్య గౌడ్, లింగంపల్లి వెంకటయ్య, దాసరి శ్రీనివాస్ యాదవ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్ అర్థరహితం!

### కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారు: పసుల నరసింహ యాదవ్

షాద్‌నగర్: ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్లపై షాద్‌నగర్ ఎండోమెంట్ సెల్ కన్వీనర్ పసుల నరసింహ యాదవ్ ఘాటుగా స్పందించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల వ్యవస్థపై విమర్శలు చేయడం, ప్రజల్లో అనుమానాలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా పసుల నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేని పరిస్థితుల్లో రాజీనామాల డిమాండ్లతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించడం సరికాదని అన్నారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలపై విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ పార్టీ తన ఆరోపణలకు తగిన ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియపై సందేహాలు ఉంటే వాటిని రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో, తగిన ఆధారాలతో ప్రశ్నించాలి తప్ప, రాజకీయ లబ్ధి కోసం పదేపదే ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, తన ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందు స్పష్టంగా ఉంచాలని అన్నారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని, ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత చట్టపరమైన విధానాలను అనుసరించాలని సూచించారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తే ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుగా తమ ఆరోపణలకు సమాధానాలు చెప్పాలి. ప్రజలను నమ్మించాలంటే రాజకీయ నినాదాలు సరిపోవు.. వాస్తవాలు, ఆధారాలు ఉండాలి. రాజ్యాంగ సంస్థలపై విమర్శలు చేసే విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజకీయ లబ్ధి కోసం ప్రజాస్వామ్య వ్యవస్థల విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలు చేయవద్దని పసుల నరసింహ యాదవ్ హితవు పలికారు.రాజకీయ ప్రచారాలతో ప్రజలను ఎక్కువకాలం తప్పుదోవ పట్టించడం సాధ్యం కాదని, ప్రతి అంశాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకొని ఆధారాలతో మాట్లాడాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని పసుల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు.









# రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి







గాంధీ భవన్ (హైదరాబాద్): గాంధీభవన్‌లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈరోజు వేదమంత్రోచ్ఛారణలు, పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ బాధ్యతల స్వీకార కార్యక్రమానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటానికి పారిజాత నర్సింహారెడ్డి గారి నాయకత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు వి. హనుమంత్ రావు, చల్లా నర్సింహారెడ్డి, పట్నం సునీత మహేందర్ రెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, సరితా తిరుపతయ్య, చరణ్ కౌశిక్ యాదవ్, రఘునాథ్ యాదవ్, కాల్వ సుజాత, సామ రామ్మోహన్ రెడ్డి తో పాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నూతన అధ్యక్షురాలిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





కీసర సమయం ప్రతినిధి: అక్టోబర్ 15 మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా,బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక అని, ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతిబింబమని జిల్లా యంత్రాంగం పేర్కొంది. ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపింది.తెలంగాణ బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, డీఆర్‌డీఓ, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథులు ఆలపించిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి రాధా, డిప్యూటీ కలెక్టర్లు మోక్షిత, బరీరా ఫరీద్, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ఎస్టీఓ అలివేలుమంగ పాల్గొని బతుకమ్మ ఆడారు. హార్టికల్చర్ అధికారి శ్రీధర్, డీఆర్‌డీఓ సాంబశివరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వినోద్‌కుమార్, కలెక్టరేట్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు సందడిగా సాగాయి.

## దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలకు న్యాయం ఎప్పుడు?

### వెయ్యి మంది విద్యార్థుల భవిష్యత్తుపై నిర్లక్ష్యమెందుకు? - గాలి సంపత్ యాదవ్

కీసర సమయం ప్రతినిధి అక్టోబర్ 15: దమ్మాయిగూడ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న సుమారు వెయ్యి మంది విద్యార్థులు తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర కనీస సదుపాయాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యాలయ కార్యదర్శి గాలి సంపత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల భవన నిర్మాణం కోసం 2017లో సర్వే నంబర్ 541/1లో కేటాయించినట్లు చెబుతున్న ఒక ఎకరం ప్రభుత్వ భూమి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. 2019లో అదే సర్వే నంబర్ పరిధిలో భూమికి సంబంధించి వివాదం తలెత్తి జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు పేర్కొన్నారు. 2024లో హైదరాబాద్ ఏరియా రౌండ్ టేబుల్ 134 సంస్థకు 12 తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతులు లభించాయని, 2025లో వేగా అసోసియేట్స్ ద్వారా నిర్మాణ పనులకు సంబంధించి అనుమతులు మంజూరైనట్లు సమాచారం ఉన్నప్పటికీ పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. భూమి హద్దుల వివాదమా, రెవెన్యూ శాఖ నుంచి అప్పగింతలో జాప్యమా, లేక వివిధ శాఖల మధ్య సమన్వయ లోపమా అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. కీసర తహశీల్దార్ ఆధ్వర్యంలో భూమికి తక్షణమే అధికారిక సర్వే నిర్వహించి, హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని, భూమి అప్పగింత ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రహరీ గోడ, 12 తరగతి గదుల నిర్మాణానికి నిర్దిష్ట గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ, రెవెన్యూ శాఖ, TSEWIDC ఇంజనీర్లు, పాఠశాల యాజమాన్యంతో సంయుక్త సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత, తరగతి గదుల వంటి కనీస సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, భూమి సమస్య పరిష్కారం నుంచి పాఠశాల అభివృద్ధి వరకు ప్రతి దశకు కాలపరిమితి ప్రకటించాలని గాలి సంపత్ యాదవ్ డిమాండ్ చేశారు.

## జన కళ్యాణ్ దివాస్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి!

హైదరాబాద్ :బహుజన్ సమాజ్ పార్టీ (BSP) తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు గౌరవ ఇబ్రాం శేఖర్ గారి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ సెక్టార్ ప్రభారీ, మాజీ ఎమ్మెల్సీ గౌరవ అతర్ సింగ్ రావు గారు, విశిష్ట అతిథులుగా సెక్టార్ ఇన్‌చార్జ్ సురేష్ ఆర్య హాజరయ్యారు.

**జన కళ్యాణ్ దివాస్ (JKD) లక్ష్యాల సాధనకు కార్యాచరణ**

సమావేశంలో అతర్ సింగ్ రావు, సురేష్ ఆర్య మాట్లాడుతూ, అక్టోబర్ 9న మాన్యవర్ కాన్షిరాం 20వ వర్ధంతి సందర్భంగా తెలంగాణలోని నాలుగు జోన్లలో నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు హార్దికంగా, ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాల విస్తరణ, జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమాల లక్ష్యాల సాధనపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుంచి అసెంబ్లీ స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరికీ అప్పగించిన బాధ్యతలు, లక్ష్యాలను అక్టోబర్ 25వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.మొదటి విడత జన కళ్యాణ్ దివాస్ లక్ష్యాల సాధనకు సంబంధించిన నివేదికలను అక్టోబర్ 21 లేదా 22వ తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ప్రతి నాయకుడు తనకు కేటాయించిన లక్ష్యాల సాధనపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలపై ప్రత్యేక దృష్టి**

తెలంగాణలో రాబోయే రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను పార్టీ శ్రేణులు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సమావేశం స్పష్టం చేసింది.

ఉమ్మడి మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం

**ఉమ్మడి నల్గొండ–వరంగల్–ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం**

ఈ రెండు స్థానాల్లో బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేయనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చొరవ తీసుకోవాలని అతిథులు సూచించారు.నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు ప్రక్రియకు చివరి తేదీ కావడంతో, సమయాన్ని వృథా చేయకుండా అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వారి నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రెండు నియోజకవర్గాల్లోనూ పార్టీ బలోపేతానికి ఓటరు నమోదు కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.

**సభలో సంతాపం :**

ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు గెడ్డం సంపత్ రావు,

సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జి : దొరపల్లి రమేష్ కు సంతాపం తెలపడం జరిగింది.

**పార్టీ బలోపేతమే లక్ష్యం :** జన కళ్యాణ్ దివాస్ లక్ష్యాల సాధనతో పాటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అవసరమైన సన్నద్ధతను సమాంతరంగా కొనసాగించాలని సమావేశం నిర్ణయించింది. పార్టీ నాయకత్వం నిర్దేశించిన లక్ష్యాలను క్రమశిక్షణతో పూర్తి చేస్తూ, బహుజన ఉద్యమాన్ని ప్రజల్లోకి మరింత విస్తరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చీఫ్ జోన్ ఇన్‌చార్జ్‌లు శ్రీరామ్ కృష్ణ, దాగిల్ల దయానంద్, బోడపట్ల ఈశ్వర్, నిషాని రాంచంద్రం; రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ధర్మేందర్, పృథ్వీరాజ్, రవీందర్ నాయక్, పల్లె ప్రశాంత్, మేడి సతీష్, కోశాధికారి ప్రణయ్ కుమార్ తో పాటు రాష్ట్ర కార్యదర్శులు శీలం అనిత రెడ్డి, లింగంపల్లి యాదగిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్ మరియు జోన్ ఇన్‌చార్జ్‌లు, పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085